రైతు నేస్తంపై వీసీ

ఇచ్చోడ, మే 21: వ్యవసాయంపై రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రైతు నేస్తం వీడియోకాన్ఫరెన్స్‌ను మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి దృష్టి సారించాలన్నారు. వచ్చే వానకాలం దృష్ట్యా పొలాలను సిద్ధం చేసుకోవాలన్నారు. రైతులకు సలహాలు, సూచనలు సంబంధిత శాఖాధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఏడీ రాంకిషన్, ఏవో జాదవ్ కైలాస్, ఏఈవోలు రోషిని, శృతి, దీపక్, రైతులు పాల్గొన్నారు.

వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవం

బోథ్, మే 21 : కౌట(బీ) గ్రామంలో శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ 20వ వార్షికోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజున ఆలయంలో వాస్తుపూజ నిర్వహించారు. వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందా తదితర విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన రథానికి పూజలు చేశారు. సాయంత్రం గ్రామంలో శోభాయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కనుల పండువగా శోభాయాత్ర

తాంసి, మే 21 : వడ్డాడి గ్రామంలోని స్వయంభూ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో మంగళవారం వేదపండితులు అభిషేక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ భక్తులు హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకుడు విఘ్నేశ్, ఆలయ కమిటీ సిబ్బంది, హనుమాన్ భక్తులు శ్రీకాంత్, పోతన్న, నాందేవ్, నర్సింగ్ పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

నిర్మల్ అర్బన్, మే 21: నిర్మల్‌లో ఈ నెల 24వ తేదీన నిర్వహించే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అన్న పూర్ణ తెలిపారు. జిల్లా కేంద్రంలో మొత్తం 5 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని 1,946 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు పరీక్ష జరుగుతుందని విద్యార్థులు గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

నేటి నుంచి జీలుగ విత్తనాలు పంపిణీ

సోన్, మే 21: నిర్మల్ మండలంలో వరిపంట సాగు చేసే రైతుల కోసం పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి వసంతరావు తెలిపారు. 30 కిలోల సంచికి రూ.1116 చెల్లించి విత్తనాలు తీసుకెళ్లాలని కోరారు. రైతులు ఆధార్‌కార్డు, పట్టా పాసు పుస్తకం, తీసుకొని తమ క్లస్టర్ పరిధిలోని ఏఈవోలను సంప్రదించి టోకెన్ తీసుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All

CHANGE OF NAME

By this deed, I undersigned **KRUSHNAKANT PATEL S/o. SURESH BHAI PATEL,** holder of Indian Passport Change my wife/spouse name from **NIMISHABEN PATEL to NIMISHA PATEL** in my passport No. **M9823240** for all future purposes.

CHANGE OF NAME

By this deed, I undersigned **KRUSHNAKANT** submit that my daughter by name **BHAKTI PATEL,** holder of indian Passport change mother's name from **NIMISHABEN PATEL to NIMISHA PATEL** and also change father's name from **KRUSHNAKANT SURESH BHAI PATEL to KRUSHNAKANT PATEL** in my daughter's Passport No. **N7155429** for all future purposes.

పాస్‌పోర్ట్ పోయినది

నేను ఉల్లిరాజమౌళి తండ్రి ఉల్లి నర్సయ్య ని॥ పెద్దబెల్లాల్, మం॥ కడెంపెద్దూర్, జి॥ నిర్మల్, తెలంగాణ నా యొక్క పాస్‌పోర్ట్ నెం. E8784479 గల పాస్‌పోర్ట్ తేది:04.05.2017 రోజున ఇల్లు మార్చినప్పుడు ఎక్కడో పడిపోయినది. దొరికినవారు దయచేసి ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయండి సెల్
94923 67903

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆదిలాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

క్రీడల్లో గెలుపోటములు సహజం

● బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

ఇచ్చోడ, మే 21 : క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడడం సంతోషంగా ఉందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. అనంతరం జట్ల స్పాన్సర్లను అభినందించారు. కార్యక్రమంలోఎంపీపీ ప్రీతమ్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సుభాష్, రమేశ్, పాండు పాల్గొన్నారు.

ఇచ్చోడ: విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

నేరడిగొండలో ఎన్ఎల్‌పీ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ప్రారంభించారు. మొదటగా జెండాను ఎగురవేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

బోథ్, మే 21: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. కౌట(బీ) గ్రామంలో నిర్వహించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి రథోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

రఘునాథ్ పూర్‌లో ఎమ్మెల్యే పూజలు

బోథ్, మే 21 : రఘునాథ్‌పూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన దసరా పండుగ ఉత్సవాల్లో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పాల్గొన్నారు. జగదాంబ దేవి ఆలయంతో పాటు గ్రామస్తుల పలు ఇండ్లలో ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమాల్లో పాల్గొని పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, నేరడిగొండ ఎంపీపీ సజన్, బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, సురేందర్ యాదవ్, సుభాష్, డాక్టర్ స్వామి, ఆడె గోపాల్, ఆడె బాబులాల్, రమేశ్, రమణ గౌడ్, మంగులాల్ నాయక్ ఉన్నారు.

కొలతల ప్రకారం పని చేయాలి

పనులను పరిశీలిస్తున్న ఎంపీవో నరేందర్ గౌడ్

ఇచ్చోడ, మే 21 : ఉపాధి హామీ కూలీలు కొలతల ప్రకారం పని చేయాలని ఎంపీవో నరేందర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు ఉదయం, సాయంత్రం సమయాల్లో పనులు చేయాలన్నారు. వడదెబ్బ గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ మాస్టర్ ఫైల్‌ను పరిశీలించారు. పనుల వివరాలు, కూలీల హాజరు సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట టీఏ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాజు ఉన్నారు.

పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలి

ఎదులాపురం, మే 21 : రైతులకు అవసరమైన పత్తి విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని అఖిలపక్ష రైతు సంఘం నాయకులు బండి దత్తాత్రి, వెంకటనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలో ప్రధాన పంటగా పత్తిని నాలుగు లక్షల ఎకరాల్లో పండిస్తారని, కావున వానకాలం సీజన్‌లో 10 లక్షల బ్యాగుల పత్తి విత్తనాలు అవసరమన్నారు. రైతుల డిమాండ్ మేరకు 659 రకం విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. వ్యాపారులు నాసిరకం, కల్తీ విత్తనాలను రైతులకు అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కల్తీ విత్తనాలను అరికట్టాలని వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. అధికారులు ముందస్తు ప్రణాళిక రూపొందించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయంలో కలెక్టర్ రాజర్షి షాను కలిసి వినతిపత్రం అందజేస్తామన్నారు. సమావేశంలో నాయకులు చిల్క దేవీదాస్, జగన్ సింగ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అఖిలపక్ష రైతు సంఘం నాయకులు బండి దత్తాత్రి, వెంకటనారాయణ

అత్యాధునిక సేవలతో జీడీఆర్ మల్టీస్పెషాలిటీ దవాఖాన

భైంసా, మే 21 : అత్యాధునిక వైద్య సేవలతో డాక్టర్ జాదవ్ అనిల్ కుమార్ తన తండ్రి పేరిట నెలకొల్పిన జీడీఆర్ మల్టీస్పెషాలిటీ దవాఖాన వైద్యానికి కాణాచిగా నిలిచి సర్వరోగనివారిణిగా భైంసా డివిజన్‌లో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించింది. మానవతా దృక్పథం, సేవాభావంతో ఈ ప్రాంతంలోని రోగుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అతి తక్కువ ఫీజుతో వైద్యాన్ని అందిస్తున్నారు. ఈ దవాఖానలో అత్యాధునిక సీఏఆర్ఎం మిషినరీ, తదితర శస్త్ర చికిత్స పరికరాలు అందుబాటులో ఉన్నాయి. అన్ని రకాల యాక్సిడెంట్‌లకు వైద్యం చేయుచున్నారు. ఎముకలకు రాడ్స్, ప్లేట్స్ అంతేగాకుండా పుట్టుకతో వచ్చే వైకల్యానికి, వెన్నుపూస వ్యాధులకు, కీళ్ల మార్పిడి వంటి అనేక చికిత్సలు చేస్తున్నారు. ల్యాప్రోస్కోపి ద్వారా సర్జరీలు, ఆర్థోపెడిక్ విభాగానికి ఆరోగ్యశ్రీ ద్వారా ఈహెచ్ఎస్, జీహెచ్ఎస్ సేవలు అందిస్తున్నారు. అలాగే ఆరోగ్య భద్రత ద్వారా పోలీసు వారి సంరక్షణకు ఉచితంగా సేవలు అందిస్తున్నారు. బీపీ, షుగర్, థైరాయిడ్, టీబీ, ఆస్తమా, పక్షవాతం, గుండె సంబంధిత వ్యాధులకు సైతం సేవలందిస్తున్నారు. ఈ దవాఖానలో డా. దామోదర్ రెడ్డి, డా. జాదవ్ దీప, డా. సుమల రెడ్డి, డా. సూర్యకాంత్ రెడ్డి, డా. ప్రీతమ్‌తో పాటు పలువురు 24 గంటలు అందుబాటులో ఉంటున్నారు.

దవాఖానలో పని చేస్తున్న వైద్యులు

అత్యాధునిక వైద్య పరికరాలతో చికిత్స

జీడీఆర్ దవాఖానలో అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్యం అందిస్తున్నాం. చిన్న పిల్లలకు వెంటిలేటర్, సీసీఏపీ, ఎన్ఐసీయూ పరికరాలు అందుబాటులో ఉన్నాయి. అంతేగాకుండా ఆటోమెటిక్ ఇంజక్షన్ సిస్టమ్, డిజిటల్ పల్స్ ఆక్సిమీటర్, అత్యాధునిక వ్యాధి నిరోధక టీకాలు, నిమోనియా, అతిసార వ్యాధి వంటి వైద్య సదుపాయాలను పిల్లల కోసం ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నాం. ఆరోగ్య శ్రీ సైతం అందుబాటులో ఉంది.
-డాక్టర్ జాదవ్ అనిల్ కుమార్



ఎదులాపురం : రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

రాజీవ్‌గాంధీ వర్ధంతి

ఎదులాపురం, మే 21 : ఆదిలాబాద్‌లోని కేఎస్ఆర్ భవనంలో మంగళవారం రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జైనథ్ జడ్పీటీసీ తుమ్మల ఆరుంధతి, వెంకట్‌రెడ్డి, మావల ఎంపీపీ దర్శనాల సంగీత ఏవన్, మున్సిపల్ మాజీ చైర్మన్ దిగంబర్‌రావు పటేల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నగేశ్, కౌన్సిలర్లు కలాల శ్రీనివాస్, ఆవుల వెంకన్న, దర్శనాల లక్ష్మణ్, జాఫర్ అహ్మద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్, ప్రవీణ్ రెడ్డి, రామేశ్వర్, నాయకులు పాల్గొన్నారు.

బోథ్, మే 21 : బోథ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఎంపీటీసీలు మహేందర్, షేక్ రజియా బేగం, వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్, జిల్లా అధికార ప్రతినిధి చంటి పసుల, ఏఎంసీ డైరెక్టర్ అబ్రార్, మాజీ వార్డు సభ్యులు శేఖర్, షేక్ షాకీర్, మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ రహీముద్దీన్, మైనార్టీ పట్టణాధ్యక్షుడు అబ్దుల్ పాల్గొన్నారు.

ఉట్నూర్, మే 21: మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగంపల్లి చంద్రయ్య, నాయకులు ఇక్బాల్, రాజేశ్వర్, ఆత్రం రాహుల్, దేవానందం, భీమన్న, అర్షద్, కలీం, గంగాధర్, పరమేశ్వర్, నగేశ్, జుబేర్, అబ్రార్, కలీం పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్, మే 21: నిర్మల్‌లోని మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్‌లో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు అర్జుమన్, మల్లారెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఖానాపూర్, మే 21: ఖానాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, నాయకులు రమేశ్, గంగనర్సయ్య, రాజేశ్వర్, శంకర్, జూని, అశోక్, సురేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్ : నివాళులర్పిస్తున్న చైర్మన్, నాయకులు

మండలాధ్యక్షుడికి పరామర్శ

ఇచ్చోడ: కృష్ణారెడ్డితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, మాజీమంత్రి

ఇచ్చోడ, మే 21 : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఏనుగు కృష్ణారెడ్డి మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్, మాజీ మంత్రి జోగు రామన్న ఆయన నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మాజీ ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి, నాయకులు సుభాష్ ఉన్నారు.

బోథ్, మే 21 : బీఆర్ఎస్ పార్టీ ఇచ్చోడ మండలాధ్యక్షుడు ఏనుగు కృష్ణా రెడ్డి మాతృమూర్తి సోమవారం అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం బోథ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రుక్మాణ్ సింగ్, బజార్‌హత్నూర్ మండల కన్వీనర్ రాజారాం కృష్ణారెడ్డి పరామర్శించారు. వారి వెంట మాజీ సర్పంచ్ లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ అందె ప్రకాశ్, నాయకులు సాయి, చైతన్య, భీంరావ్ ఉన్నారు.

చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి

కరపత్రాలు విడుదల చేస్తున్న ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, నాయకులు

ఎదులాపురం, మే 21 : దివ్యాంగుల చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సుగుణ అన్నారు. మంగళవారం ఉట్నూర్‌లోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హ్యాండీక్యాప్ హెల్పింగ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రచురించిన దివ్యాంగుల చట్టం అవగాహన పత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో హ్యాండీక్యాప్ హెల్పింగ్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్, అధ్యక్షుడు మహ్మద్ ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి ఫైసల్ అహ్మద్, కోశాధికారి సయ్యద్ సాజిద్ పాల్గొన్నారు.

నేటి నుంచి లక్ష్మీనర్సింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

దిలావర్‌పూర్, మే 21 : మండలంలోని కాల్వ గ్రామ పరిసర ప్రాంతంలో వెలసిన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. బుధవారం నుంచి పది రోజుల పాటు బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. భక్తుల కోసం ఆలయ పాలక మండలి సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాటు పూర్తి చేశారు. లక్ష్మీ నర్సింహస్వామి కల్యాణం ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు రాకుండా ఉండేందుకుగాను ఏర్పాట్లను నిర్మల్ గ్రామీణ సీఐ శ్రీనివాస్, దిలావర్‌పూర్ ఎస్ఐ సుమాంజలి కలిసి పరిశీలించారు. అనంతరం అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు.

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

అవగాహన కల్పిస్తున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య

ఎదులాపురం, మే 21 : చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలం చందా గ్రామంలో డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీఎల్ఎస్ఏ ద్వారా బాధితులకు ఉచిత న్యాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ గంగారాం, డిప్యూటీ ఎల్ఏడీసీ అశోక్, అసిస్టెంట్ ఏల్ఏడీసీ ఉమేశ్‌డోలే, గ్రామస్తులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

పెంబి, మే 21 : అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారంను గర్భిణులు, బాలింతలు ప్రతి రోజూ తీసుకోవాలని సీడీపీవో సరిత అన్నారు. మంగళవారం నాగాపూర్, మందపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. ఆమె వెంట అంగన్‌వాడీ సిబ్బంది ఉన్నారు.

మొక్కలను సిద్ధం చేయాలి

దస్తురాబాద్, మే 21 : నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు సిద్ధం చేయాలని ఎంపీవో అనిల్ కుమార్ నిర్వాహకులకు సూచించారు. మండల కేంద్రంలోని నర్సరీ, గ్రామ పంచాయతీ కార్యాలయంలో పలు రికార్డులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

బీసీ గురుకుల పాఠశాలను ప్రారంభించాలి

జైనథ్(బేల), మే 21 : బేలలో నూతన బీసీ గురుకుల పాఠశాల జనవరిలో ప్రారంభం కావాల్సి ఉండగా ఇప్పటి వరకు ప్రారంభానికి నోచుకోవడంలేదని ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ హరీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం బేలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు ప్రైవేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. అక్కడున్న కరెంట్ సమస్యను పరిష్కరించాలని నూతన బీసీ గురుకుల పాఠశాలను ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఎస్ఎఫ్‌డీ జిల్లా కన్వీనర్ ఓం ప్రకాశ్, రేసు మనోజ్, రెడ్డి, కృష్ణ, రాజు, అనోజ్ రెడ్డి, సాయి, వంశీరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

సర్టిఫికెట్లు అందజేస్తున్న వైద్యులు

భైంసా, మే 21 : భైంసాలోని ఆరాధన ఆయుర్వేద వెల్‌నెస్ సెంటర్‌లో విశ్వ ఆయుర్వేద పరిషత్ ఆధ్వర్యంలో ఐదు రోజులుగా ఆయుర్వేద విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. మంగళవారం ముగియడంతో వారికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రాజారెడ్డి, నూకల విజయ్ కుమార్, డాక్టర్ సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులగణన జరిగిన తర్వాతనే స్థానిక సంస్థాన ఎన్నికలు

వినతిపత్రం ఇస్తున్న నాయకులు

బోథ్, మే 21: రాష్ట్రంలో బీసీ కులగణన జరిగిన తర్వాతనే స్థానిక సంస్థాన ఎన్నికలు జరపాలని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, మండల ఉపాధ్యక్షుడు మెడిచెల్మ ప్రవీణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ సుభాష్ చంద్రకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు మల్లెపూల సుభాష్, బుచ్చన్న, నాయీ బ్రాహ్మణ సంఘం పట్టణాధ్యక్షుడు నవీన్, రజక సంఘం జనరల్ సెక్రటరీ రమణ, మహేందర్ ముదిరాజ్, డ్యాగల నారాయణ, మున్నూరు కాపు శేఖర్, పద్మశాలీ, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షా కేంద్రం తనిఖీ

కుభీర్, మే 21: కుభీర్‌లోని డిగ్రీ పరీక్షా కేంద్రాన్ని మంగళవారం కాకతీయ యూనివర్సిటీ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీ చేసింది. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ సంపత్‌కు సూచించారు. అబ్జర్వర్ రాజు, బృందం సభ్యులు శివప్రసాద్, నర్సయ్య, శ్రీహరి ఉన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

నిర్మల్ టౌన్, మే 21 : 2024- 25 విద్యాసంవత్సరానికి సంబంధించి బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. 3వ తరగతిలో 10, 5వ తరగతిలో ఐదు, 8వ తరగతిలో 5 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. గిరిజన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. పట్టణ ప్రాంతంలో రూ. 2 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల ఆదాయం ఉన్న వారు జూన్ 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేస్తామని తెలిపారు. ఇతర వివరాలకు గిరిజన సంక్షేమ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

ఘనంగా అయప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం

ఖానాపూర్, మే 21: ఖానాపూర్‌లో అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం చండీ ఉపాసకులు శరత్‌శర్మ చంద్ర, అర్చకుడు వెంకటేశ్ శర్మ సారథ్యంలో భక్తులు స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం, మండపారాధన, మహిళలు కుంకుమార్చన, అగ్నిప్రతిష్ఠ, హోమాలు, హారతి నిర్వహించారు. సాయంత్రం పట్టణంలోని పురవీధుల్లో ఉత్సవ విగ్రహాల ఊరేగించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొత్తపెల్లి సురేశ్, రాజన్న, అశోక్, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు న్యాయం చేయాలి

నిర్మల్ టౌన్, మే 21 : నిర్మల్‌లోని ఓ డిగ్రీ కళాశాలలో కాకతీయ యూనివర్సిటీ సెమిస్టర్ పరీక్షలు నిర్వహిస్తూ కళాశాల యజమాన్యం విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ మాస్ కాపీయింగ్ నిర్వహిసున్నారని ఆ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాదర్శి డిగంబర డిమాండ్ చేశారు. మంగళవారం నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరైనా డబ్బులు ఇవ్వకపోతే పరీక్షలు రాయనివ్వకుండా ఇబ్బందులకు గురి చేయడంతో చాలా మంది విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. ఈ అంశంపైన కాకతీయ యూనివర్సిటీ వీసీ, జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ జరిపి కళాశాలపైన కేసు నమోదు చేసి రూ.ఐదు లక్షలు జరిమానా విధించాలని అలాగే నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

వర్ధంతి సభను జయప్రదం చేయండి

దస్తురాబాద్,మే 21: వర్గ పోరాట సిద్ధాంతకర్త కామ్రేడ్ మారోజు వీరన్న రాజకీయాలను అందిపుచ్చుకున్న కామ్రేడ్ మండారి ప్రభాకర్ 6వ వర్ధంతిని జయప్రదం చేయాలని బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, జిల్లా కార్యదర్శి పస్పుల వెంకన్న పిల